క్లుప్తంగా

కాటమయ్య కిట్ల పంపిణీ


కిట్లు అందజేస్తున్న ఎస్సై తదితరులు

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెంలో గౌడ వృత్తిదారులకు గౌడ(కాటమయ్య) కిట్లను శనివారం ఎక్సైజ్ ఎస్సై జయశ్రీ పంపిణీ చేశారు. సోషల్ వెల్ఫేర్ అధికారి నీలిమ, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి తోలుపునూరి దానయ్య, నాయకులు పోతగాని పుల్లయ్య, ఉర్లుగొండ వీరయ్య, పోతగాని నాగరాజు, గువ్వల వెంకటేశ్వర్లు, శ్రీను, దావా ముత్యాలరావు, చిట్టిమోదు శేఖర్, పంది భిక్షం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్‌కు అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన వాసవీయన్ కడవెండి శ్రీనివాస్‌ను డిస్ట్రిక్ట్ వి 106 కేబినెట్ జాయింట్ సెక్రటరి వాసవీయన్ తెలుకుంట్ల ధనుంజయ్ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ అధ్యక్షుడు వాసవీయన్ సుగ్గుల శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కోదుమూరు భద్రయ్య, కోశాధికారి వల్లాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

నేలకొండపల్లి: దివ్యాంగులు ఆర్థికాభివృద్ధి సాధించాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. స్థానిక ఎన్‌జీఆర్ ఫౌండేషన్ కార్యాలయం భవనంలో దివ్యాంగులకు ఇచ్చిన శిక్షణ సర్టిఫికెట్లను శనివారం అందించారు. ట్రస్ట్ చైర్మన్ ఏటుకూరి రామారావు, వీరనారి ఐలమ్మ ట్రస్టు చైర్మన్ బుగ్గవీటి సరళ, టీడీజేఏసీ చైర్మన్ పీవీ.చలమయ్య, పద్మ, బలుసు ప్రమీలా, వి.భాస్కర్‌రావు ఉన్నారు.

ఫర్నీచర్ వితరణ


కుర్చీలు అందజేస్తున్న ఉద్యోగులు

కామేపల్లి: మండలంలోని పాన్నేకల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఫర్నీచర్‌ను అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మాలోత్ అమర్‌సింగ్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు రూ.15 వేలు విలువైన స్పీచ్ పోడియంను, బానోత్ ఈరునాయక్, పాపాలాల్, బావ్‌సింగ్ రూ.10 వేలు విలువైన కుర్చీలను. పదో తరగతి విద్యార్థుల అల్పాహారానికి బానోత్ పాపాలాల్ రూ.5 వేల నగదును అందజేశారు. ఎంఈఓ వెంకట్, హెచ్ఎం కోటేశ్వరమ్మ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, వడియాల కృష్ణారెడ్డి ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఫిబ్రవరి 2న పిడమర్తి రవి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీలో జరిగే మాదిగ విద్యార్థి యువగర్జన సభను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మట్టే గురుమూర్తి, మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు రాయల రాంబాబు కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో సభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఖమ్మం రూరల్, రఘునాథపాలెం మండలాల మాదిగ జేఏసీ అధ్యక్షులుగా గావడ్ల కొండబుజంగరావు, దారమళ్ల నాగరాజులను నియమించారు. పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎల్వోసీ మంజూరు

కూసుమంచి: మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ రేణుకకు గుండె శస్త్ర చికిత్సకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. శస్త్రచికిత్స అత్యవసరం కావడంతో పాటు ఇందుకోసం రూ.2.50 లక్షలు ఖర్చు అవుతుండగానాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. మంత్రి సిఫార్సుతో సీఎంఆర్ఎఫ్ కింద రూ.2.50 లక్షలకు ఎల్వోసీని మంజూరయ్యింది. మంత్రికి బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గేమ్ చేంజర్
వినోద	గేమ్ చేంజర్
సాయిరాం	గేమ్ చేంజర్
ఆదిత్య	గేమ్ చేంజర్
శ్రీనివాస	గేమ్ చేంజర్

- ఖమ్మంగాంధీచౌక్

సంబురాలకు వేళాయే..

రేపటి నుంచి భోగి, సంక్రాంతి, కనుమ వేడుకలు

- పిండివంటలతో ఇంటింటా ఘుమఘుమలు
- ముగ్గులు, పతంగులు ప్రత్యేకత
- సొంతూళ్లకు చేరుతున్న జనం

సండే స్పెషల్

ఖమ్మంగాంధీచౌక్: తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబురాలకు వేళయ్యింది. కొత్త ధాన్యం ఇంటికి చేరుతూ.. అందమైన ముగ్గులు, బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలతో అంతా సందడి నెలకొంది. గాలిపటాలతో చిన్నారులు, యువత హుషారు చేస్తున్నారు. కొత్త పంటలు ఇళ్లకు చేరుతున్న వేళ ఆ పంటలతో పిండివంటలు చేసుకోవటంలో మహిళలు నిమగ్నమయ్యారు. సోమవారం భోగి, మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ వేడుకలు జరుపుకోనుండగా పట్టణాలు, నగరాల్లో ఉన్న వారు స్వస్థలాలకు దిగారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారు ఇప్పటికే బస్సుల్లో, రైళ్లలో ఊర్లకు చేరారు. సంక్రాంతి అనగానే మనకు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోడి పందేలకు పాల్గొనేందుకు,


పిండి వంటలు తయారు చేస్తున్న మహిళలు

చూసేందుకు యువత బయలు దేరి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

అరిసెలు, సకినాలు ప్రత్యేకం..

సంక్రాంతి పండుగకు పిండి వంటలకు అధిక ప్రాధాన్యం ఉంది. కొత్తగా పంటలు ఇంటికి వచ్చాక జరుపుకునే తొలి పండుగ కూడా ఇదే కావడంతో కొత్త బియ్యంతో చేసిన అరిసెలు, సకినాలు చేసుకుంటారు. అందుకే సంక్రాంతికి ఈ వంటకాలకే అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. ఈ మేరకు పల్లెల్లో, పట్టణాల్లో మహిళలు సంక్రాంతి పండి వంటల పనుల్లో నిమగ్నమయ్యారు. కొందరు సామూహికంగా పిండి వంటలను తయారు చేసుకుంటున్నారు. ఇక పట్టణాల్లో క్యాటరింగ్ సెంటర్‌లలో ఆర్డర్లు ఇచ్చి పండివంటలు తయారు చేయించుకుంటున్నారు.

అరిసెలు, సకినాలు చేస్తాం



సంక్రాంతి పండుగ పండివంటలకు ప్రత్యేకం. కొత్త బియ్యంతో అరిసెలు, సకినాలు చేస్తాం. ఎంతో రుచిగా ఉంటాయి. చలికాలంలో నువ్వులు కలిపి చేసే పిండి వంటలు ఆరోగ్యం. అంతా కలిసి ఈ పండి వంటలు చేసుకుంటాం. వివిధ ప్రాంతాల్లో ఉండే పిల్లలకు ఈ పిండి వంటలను పంపిస్తాం.

– సూరం సీత, శ్రీనివాసనగర్, ఖమ్మం

ముగ్గులతో సంబురాలు..



సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ. ఇంటి ముందు పెద్ద రంగురంగుల ముగ్గులు వేస్తాం. సంక్రాంతి పండుగను ప్రతిబింబించేలా రథం ముగ్గులు వేస్తాం. అన్ని పండుగల కన్నా ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి.

– విసారపు యోగ్యతా రెడ్డి, బురహాన్‌పురం, ఖమ్మం

పోటీగా పతంగులు ఎగురవేస్తాం..



సంక్రాంతి పండుగ వచ్చిందంటే పతంగులు ఎగురవేయాల్సిందే. పతంగులతో మైదానాలకు వెళ్లి ఎగురవేస్తాం. పతంగుల ఎగురవేతలో పోటీ పడుతాం. ఆకాశంలోకి కనుచూపు మేర పతంగులను ఎగురవేసి సరదాలు చేస్తాం.

– శీలం కార్తీక్, నాయుడుపేట, ఖమ్మం రూరల్

ఆకర్షించేలా పతంగులు..


గాలిపటాలు కొంటున్న చిన్నారులు



సంక్రాంతి వచ్చిందంటే చిన్నాపెద్ద తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తారు. మార్కెట్‌లో ఇష్టమైన రంగులు, సినిమా పేర్లతో ఉన్న, హీరోల పేర్లతో ఉన్న పతంగులు విక్రయిస్తున్నారు. అంతేగాక అనేక రకాల పతంగులు కూడా విక్రయాలు చేస్తున్నారు. వాటిని ఎగురవేసేందుకు మాంజాల విక్రయాలు కూడా జరుగుతున్నాయి. భవనాలపై నుంచి మైదాన ప్రాంతాల్లో , క్రీడా స్థలాల్లో పోటీలు పడుతూ పతంగులను ఎగురవేస్తున్నారు.

ముగ్గుల పండుగ..

సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ. ఇళ్ల గుమ్మాలను పూలతో అలంకరించి వాకిళ్లను కల్లాపుతో చల్లి రంగు, రంగులతో పెద్ద ముగ్గులు వేయటం ఈ పండుగ ప్రత్యేకత. మహిళలు ముగ్గుల వేయటం కోసం రంగులను కొనుగోళ్లు చేస్తున్నారు. మార్కెట్‌లో ఎక్కడ చూసినా రంగుల ముగ్గుల విక్రయాలు సాగుతున్నాయి. ముగ్గుల పోటీలను నిర్వహిస్తుండగా ఆసక్తి ఉన్న మహిళలు పాల్గొని బహుమతులు గెలుచుకుంటున్నారు.


రంగులు కొంటున్న మహిళలు

జీపీఎస్ ట్రాకింగ్ రూం పరిశీలన


జీపీఎస్ ట్రాకింగ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయ భవనంలో వాహనాల జీపీఎస్ ట్రాకింగ్‌ను మానిటరింగ్ చేసేందుకు ఏర్పాటు చేసిన రూంను కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం పరిశీలించారు. రూమ్‌లో ఏర్పాటు చేసిన టీవీ, ఆపరేటింగ్ సిస్టమ్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

శాంతియుత పద్ధతిలో ఉద్యమం


మాట్లాడుతున్న రమణయ్య

కామేపల్లి: రాజ్యాంగ పద్ధతిలో శాంతియుతంగా ఉద్యమం చేసి వడ్డెర హక్కుల సాధనకు వడ్డెర కులస్తులు ఐక్యంగా ఉండాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య అన్నారు. మండలంలోని జాస్తిపల్లి గ్రామంలో వడ్డె ఓబన్న జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఓబన్న తొలితరం స్వాతంత్య్ర సమర యోధుడని ఆయన చరిత్ర చిరస్మరణీయమన్నారు. రాయల భాస్కర్, వేముల వెంకటనారాయణ, దేవండ్ల రామకృష్ణ, వెంకన్న, రాంబాబు, బండారి ఎల్లయ్య, రాయల కోటయ్య, గురవయ్య, బత్తుల కోటయ్య, చల్లా రవి, ఉపేందర్, కోటేశ్వరరావు, అయోధ్య, జానయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు


ఖమ్మంమయూరిసెంటర్: బహుమతి అందజేస్తున్న మధుసూదన్, తదితరులు


తిరుమలాయపాలెం: పిండిప్రోలులో బహుమతి అందజేస్తున్న మాధురిరెడ్డి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 51వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ మేరకు విజేతలకు ఎమ్మెల్సీ తాత మధుసూదన్, కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం, మాజీ కార్పొరేటర్ తోట రామారావులు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా వాషింగ్‌మిషన్‌ను, పాల్గొన్న ప్రతీ మహిళకు కన్సోలేసన్ బహుమతులను అందజేశారు.

ఖమ్మంరూరల్: మండలంలోని కేంద్రీయ విద్యాలయం సమీపంలో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి బహుమతులు అందించారు.

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీలల్లో విజేతలకు మంత్రి పొంగులేటి సతీమణి మాధురిరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, తహసీల్దార్ పీవీ.రామకృష్ణ, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, బెల్లం శ్రీనివాస్, బోడ మంగీలాల్, అశోక్, నాయకులు ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

కూసుమంచి: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రెయినీ ఎస్సై కిషోర్‌కుమార్ సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యాన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తప్పకుండా లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనాల కండీషన్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయలని కోరారు. పెట్రోలింగ్ అధికారి సతీష్, సిబ్బంది చందు, గోపి, సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో పోలీసులు, డ్రైవర్లు

పాఠశాలల్లో సంక్రాంతి

నగరంలోని పలు పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల యజమాన్యాలు విద్యార్థులకు పండుగ ప్రాధాన్యతను తెలియజేశారు. విద్యార్థులు వివిధ వేషధారణాలు అందరిని ఆకట్టుకున్నాయి.

– ఖమ్మం సహకారనగర్/ఖమ్మంఅర్బన్


బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో..


రెజొనెన్స్‌లో..


గీతాంజలిలో..


విన్‌ఫీల్డ్ పాఠశాలలో..


సర్వజ్ఞలో భోగి మంట వేస్తున్న యాజమాన్యం


సెడార్‌వ్యాలీలో సంబురాలు..


స్మార్ట్‌కిడ్జ్‌లో సంక్రాంతి సంబురాలు..

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కామేపల్లి: పంచాయతీ కార్మికుల ఖాతాల్లోకే నేరుగా వేతనాలు చెల్లించుటకు గానూ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల జీపీ కార్మికులు శనివారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జీపీ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు మేకల మల్లిఖార్జున్‌రావు, ప్రధాన కార్యదర్శి శీలపాక శేషయ్య, నాయకులు రమేశ్ నాయక్, వంశీ, ఏపూరి ఉపేందర్, బోడ వెంకటేశ్, తిలక్, రాంబాబు, లక్ష్మణ్, అనంతరాములు, ఇసాక్, చందర్, పాషా పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారంలో సొసైటీ మాజీ చైర్మన్ పగిడిపత్తి శ్రీనివాస్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి సొసైటీ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, నాయకులు అనగాని నరసింహారావు, మరికంటి ధనలక్ష్మి, నంబూరి సత్యనారాయణ, భూక్యా సుధాకర్, గొలుసు రవి, మాదాసు ఆదాం పాల్గొన్నారు.

నివాళి

ఖమ్మంమయూరిసెంటర్: మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నరసయ్య మృతిచెందగా నగరంలోని బ్యాంకు కాలనీలోని నివాసంలో ఆయన మృతదేహాన్ని శనివారం పలువురు సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, నాయకులు బెల్లం వేణుగోపాల్, పెంట్యాల పుల్లయ్య, జీవన్, బచ్చు విజయకుమార్ ఉన్నారు.

అసత్య ప్రచారాలను సహించం

ఖమ్మం మామిళ్లగూడెం: మాలలపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం హెచ్చరించారు. మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మంలోని అంబేడ్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరిచేందుకు జనవరి 15 నుంచి గ్రామాల్లో, మండలాల్లో పర్యటించి చైతన్య పరుస్తామన్నారు. గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఎంత మేరకు రిజర్వేషన్లు పొందారో ఎలాంటి సర్వే జరగలేదని, అలాంటప్పుడు మాలలే ఎక్కువ లబ్ధి పొందారని ఎలా అంటారని ప్రశ్నించారు. నాయకులు నరసింహారావు, సత్యనారాయణ, దయానంద్, సుధాకర్, బాబు, ప్రభాకర్, శ్రీనివాస్, రాధాకృష్ణ, మల్లయ్య, భాస్కర్ కామ ప్రభాకర్, వేణు, మేనయ్య, రామారావు, వెంకటేశ్వర్లు, గురుమూర్తి, అంజి ఉన్నారు.

అన్నివేళలా అండగా ఉంటాం..

నేలకొండపల్లి: పార్టీలో చేరిన వారికి అన్నివేళలా అండగా ఉంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని రాయగూడెం గ్రామానికి చెందిన 300 మంది ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం సొసైటీ డైరెక్టర్ కోసూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరేపల్లి సుజాత, ప్రభాకర్, ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మంత్రి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు, గోవిందరావు పాల్గొన్నారు.

జిల్లా మహాసభకు ఆహ్వానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఫిబ్రవరి 9న ఖమ్మంలోని కృష్ణా ఫంక్షన్‌హాలులో జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభకు రావాలని కోరుతూ జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానపత్రం అందజేసింది. మంత్రి కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ పాల్గొన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

'నేతన్న'తో కార్మికుల జీవితాల్లో వెలుగులు


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: నేతన్న పొదుపు, భద్రత, భరోసా పథకాలతో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపినట్టు అవుతుందని పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి అన్నారు. పొదుపు, భద్రత, భరోసా పథకాలను చేనేత అభయహస్తం పరిధిలోకి తీసుకొచ్చి రూ.168 కోట్లు కేటాయించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేతన్న పొదుపుతో కార్మికులు ఎనిమిది శాతం వాటా జమ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 16 శాతం జమ చేస్తుందని, బీమా పథకంలో ఉన్నవారు మరణిస్తే నామినీకి రూ.5 లక్షలు అందుతాయన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, జెల్ల లక్ష్మినారాయణ, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షుడు జనార్ధన్, ఉద్యోగ విభాగ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇళ్ల సర్వేపై 'సూపర్ చెక్'

నేలకొండపల్లి: మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్ సర్వే శరవేగంగా సాగుతున్నట్టు ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. శనివారం మండలంలోని బైరవునిపల్లి తదితర గ్రామాల్లో సూపర్ చెక్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తయిన గ్రామాల్లో సూపర్ చెక్ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ఇళ్ల సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.

కళాప్రదర్శనను జయప్రదం చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించనున్న మహా కళాప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మాదిగ కళా సంస్కృతిక ఆధ్వర్యంలో లక్ష డప్పుల వేలాది గొంతుల ప్రచార కళా రథాన్ని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్, నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, తూరుగంటి అంజయ్య, బచ్చలకూర వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, అశోక్, పమ్మి రవి, నందిగామ జాని, వెంకయ్య, రామారావు, కాంపెల్లి బాబు, చెరుకుపల్లి నాగేశ్వరరావు, దావీదు, రాంబాబు పాల్గొన్నారు.

ఆలయాల్లో కూడార్లై ఉత్సవాలు

ఖమ్మంగాంధీచౌక్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయాల్లో కూడార్లై ఉత్సవాలను నిర్వహించారు. నగరంలోని శ్రీ లక్ష్మీరంగనాథ స్వామి ఆలయంలో శ్రీ రంగనాథ స్వామి వారికి 108 గిన్నెలతో పాయసాన్ని నివేదనగా సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

ఖమ్మంరూరల్: మండలంలోని టీఎన్జీఓస్ కాలనీలో స్వయంభూ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఉత్సాహంగా కోవెల సేవ, కూడార్లై ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తోట సంజీవరెడ్డి, అర్చకులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మంగాంధీచౌక్: పూజలు చేస్తున్న భక్తులు


ఖమ్మంరూరల్: వెంకటేశ్వరస్వామి ఆలయంలో..